క్లుప్తంగా

రక్తదాన శిబిరం



నయీంనగర్: క్రెడాయ్ వరంగల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో కేయూ క్రాస్‌రోడ్డులోని కందకట్ల కాంప్లెక్స్‌లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది రక్తదానం చేశారు. అనంతరం అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తలసేమియా రోగుల అవసరార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు సంజన మనోహర్, అమర్, కృష్ణారెడ్డి, అమరేందర్‌రెడ్డి, వద్దిరాజు గణేష్, పుల్లూరి వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు పాల్గొని దాతలను అభినందించి సర్టిఫికెట్లు అందించారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు లెక్చరర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ బ్రహ్మయ్య, తదితరులు కూర్చున్నారు. కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ డీ.ప్రసాద్, డాక్టర్ తిరుణహరిశేషు, చీకటి శ్రీనివాస్, రాజ్‌కుమార్, సుచిరితపాల్, మధుకర్‌రావు, రాజేష్‌రెడ్డి, అమరేందర్, సాయితరుణ్, మంజుల, నాగయ్య, వెంకటేష్, సత్యజూల, కల్పన, రవికుమార్, లక్ష్మారెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

తూర్పులో కాషాయ జెండా ఎగరడం ఖాయం



కాశిబుగ్గ: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. 35వ డివిజన్ ఏసిరెడ్డినగర్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు వైట్ల గణేష్ ఆధ్వర్యంలో శివనగర్, ఏసీరెడ్డినగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇనుముల అజయ్, కనుకుంట్ల రంజిత్, పిట్టల వెంకన్న, చింతల నవీన్, చింతం రాజు, భూపతి కృష్ణ, చంద రాజు, ఎండీ.యాకుబ్, యూనస్ రజినీకాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌కు సన్మానం



హన్మకొండ చౌరస్తా / హసన్‌పర్తి : తెలంగాణ కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్‌కు అవకాశం దక్కింది. త్వరలో జరగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పలు విభాగాలకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కమిటీలను వేశారు. తొమ్మిది మందితో వేసిన మేనేజ్‌మెంట్ కమిటీలో చోటు దక్కిన శ్రీనివాస్‌ను పలువురు సన్మానించారు.

ఎంఎల్ఎఫ్ ప్రధాన కారదర్శిగా పెండ్యాల అనిల్‌కుమార్



వరంగల్ / కాశిబుగ్గ: మాదిగ లాయర్స్ ఫెడరేషన్ (ఎంఎల్ఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా వరంగల్ 20వ డివిజన్ కాశిబుగ్గ శాంతినగర్‌కు చెందిన పెండ్యాల అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

పెరిక సాధన సమితి వైస్ చైర్మన్‌గా బుద్దె పెద్దన్న



వరంగల్: నగరంలోని 3వ డివిజన్ ఆరెపల్లికి చెందిన బుద్దె పెద్దన్న పెరిక కుల (పురగిరి క్షత్రియ) ఐక్యత, పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

కీర్తినగర్‌లో చోరీ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్‌లో ఆదివారం సాయంత్రం ల్యాదెల్ల పవన్‌కుమార్ ఇంటిలో చోరీ జరిగింది. దొంగలు చొరబడి రూ.1.30 లక్షల నగదు, 2 తులాల బంగారం, 15 తులాల వెండిని అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఎవరు లేని సమయంలో తలుపులు పగులగొట్టి దొంగలు ఇంట్లోకి చొరబడి సొత్తు ఎత్తుకెళ్లారు. క్లూస్ టీం రంగంలోకి దిగి ఆధారాలు సేకరించింది. గీసుకొండ ఎస్సై వెంకన్న సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

ప్రజా పోరాటాలకు ఐలమ్మ స్ఫూర్తి

చాకలి ఐలమ్మ జీవితం ప్రజాపోరాటాలకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నగర వ్యాప్తంగా ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు.

- సాక్షి నెట్‌వర్క్



హనుమకొండ సీపీఎం కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



కేయూ మొదటి గేట్ వద్ద నివాళులర్పిస్తున్న రజక విద్యార్థి సంఘం బాధ్యులు



వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలిలో నినాదాలు చేస్తున్న నాయకులు



హనుమకొండ హనుమాన్‌నగర్ -1లో నివాళి అర్పిస్తున్న కాలనీవాసులు



సిద్ధార్థనగర్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



హసన్‌పర్తి మండలం దేవన్నపేటలో..



మడికొండ చౌరస్తాలో..



హనుమకొండ రాయపురలోని చమన్‌లో..

రౌడీ షీటర్ల ఇళ్లలో పోలీసుల తనిఖీలు



మడికొండ: రౌడీ షీటర్ ఇంటిలో తనిఖీలు చేస్తున్న పోలీసులు



ఖిలా వరంగల్: శివనగర్‌లో..

మడికొండ: వరంగల్ కమిషనరేట్ పరిధి మడికొండ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల ఇళ్లలో మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు ప్రస్తుతం చేస్తున్న పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రవర్తన మార్చుకోవాలని రౌడీ షీటర్లకు సూచించారు. తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు వేణు, ఎస్సైలు రాజబాబు, దివ్య, ఏఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తన కలిగిఉండాలి

ఖిలా వరంగల్: రౌడీ షీటర్లు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, గొడవలకు దిగుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ సురేష్ హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో 55మంది రౌడీ షీటర్లు ఉండగా, వరంగల్ శివనగర్‌లోని ఓ రౌడీ షీటర్ ఇంటిని ఎస్సై శ్రీలతతో కలిసి ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆదివారం తనిఖీ చేశారు. రౌడీ షీటర్ ప్రవర్తనను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వీరన్న, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'రవికుమార్' మృతి బాధాకరం



హన్మకొండ / హన్మకొండ కల్చరల్: ప్రజాకవి కాళోజీ నారాయ ణరావు కుమారుడు కాళోజీ రవికుమార్ మృతి బాధాకరమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని నివాస గృహంలో కాళోజీ రవికుమార్ పార్థివ దేహాన్ని మంత్రి సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈటల రాజేందర్ సంతాపం

హన్మకొండ: ప్రజాకవి కాళోజీ నారాయణ రావు కుమారుడు రవికుమార్ మృతిపై బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు రవికుమార్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

యుగ పురుషుడు ప్రజా యుద్ధనౌక గద్దర్



స్తూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాలను నడిపిన విప్లవ వాది, యుగ పురుషుడు గద్దర్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా అన్నారు. వరంగల్ తూర్పుకోట హనుమాన్ జంక్షన్‌లో ఏఐటీయూసీ, తెలంగాణ ప్రజా నాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గన్నారపు రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ అధ్యక్షతన ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ ఆదివారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిథిగా వారు హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సభ స్థలం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. సంస్మరణ సభలో పంజాల రమేష్, పనాస ప్రసాద్, ఉప్పలయ్య, కందిక చెన్నకేశవులు, దండు లక్ష్మణ్, రాంపెల్లి నరేష్, ప్రజానాట్య మండలి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు నిదర్శనం బీజేపీ

ఖిలా వరంగల్: భారతీయ జనతా పార్టీ అంటే క్రమశిక్షణకు నిలువెత్తు నిదర్శనమని బీజేవైఎం యువ మోర్చా వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు సిద్ధం నరేష్ పటేల్ అన్నారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని తన ఇంటి ఆవరణలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు అధిష్టానం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తూర్పు టికెట్ కోసం దరఖాస్తు సమర్పించేందుకు భారీ వాహన ర్యాలీతో హైదరాబాద్‌కు నరేష్ తరలివెళ్లారు. కార్యక్రమంలో రవీందర్ నేత, ముత్తినేని శ్రీనివాస్, పుప్పాల రాజేందర్, మాదాసి రాజు, ఎల్లబోయిన చంద్రమోహన్, బైరి హరి, జిలకర వీరస్వామి, అచ్చ శ్రావణ్ పాల్గొన్నారు.

రాజ్యాధికారమే ముదిరాజ్‌ల లక్ష్యం



నినాదాలు చేస్తున్న నాయకులు

హసన్‌పర్తి: ముదిరాజ్‌లకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. హసన్‌పర్తిలోని ఎర్రగట్టు గుట్ట ఆవరణలో మెపా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు భూమ భిక్షపతి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లు తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నర్సింహరాములు, నీరటి రాజు, ప్రభాకర్, శ్యామ్, నాగార్జున, అశోక్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పశ్చిమ టికెట్‌కు దరఖాస్తులు



హన్మకొండ: దరఖాస్తు అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీజేపీ నుంచి పోటీ చేయాలనుకునే ఆశావహులు టికెట్ కోసం దరఖాస్తు చేశారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆదివారం చివరి రోజు కావడంతో ఆశావహులు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తమ అనుయాయులతో వెళ్లి దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాడా శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ చాడా స్వాతి, బీజేపీ నాయకురాలు డాక్టర్ టీ.విజయలక్ష్మి వరంగల్ పశ్చిమ బీజేపీ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేశారు.

వర్ధన్నపేట స్థానానికి అనిల్ దరఖాస్తు

హసన్‌పర్తి: బీజేపీ వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పలివేల్పుల మాజీ సర్పంచ్ దేవరకొండ అనిల్‌కుమార్ దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు పార్టీ కార్యకర్తలతో రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వెళ్లి ఆదివారం దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, నాయకులు మహేందర్‌రెడ్డి, నాంపెల్లి శ్రీనివాస్, లింగయ్యయాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ టికెట్‌కు కేయూ పార్ట్‌టైం లెక్చరర్..

కేయూ క్యాంపస్: హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు బీజేపీ టికెట్ కోసం కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పార్ట్‌టైం లెక్చరర్ డాక్టర్ బండి శ్రీనివాస్ దరఖాస్తు చేసుకున్నారు.

టీఎస్ఎస్పీ రిటైర్డ్ అధికారి మృతి



మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో పనిచేసిన రిటైర్డ్ అధికారి జాన్‌పాల్ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. కాగా, మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ మెయిన్‌గేట్ వద్ద జాన్‌పాల్ చిత్రపటానికి స్పెషల్ పోలీసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షిప్తంగా

చిరు ధాన్యాలతో అనేక ప్రయోజనాలు



కరపత్రాలు విడుదల చేస్తున్న ప్రతినిధులు

హన్మకొండ: చిరు ధాన్యాలతో అనేక ప్రయోజనాలుంటాయని ప్రముఖ సామాజిక వేత్త, మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ సర్క్యూట్ హౌస్ రోడ్డులోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాలయంలో చిరు ధాన్యాలపై ఆదివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యధిక పోషక విలువలు కలిగిఉండి, రోగ నిరోధక శక్తితో కూడిన చిరుధాన్యాలను (మిల్లెట్స్,) రోజువారీ ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని చెప్పారు. రికార్డ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కుసుమ సురేష్ మాట్లాడుతూ నగరంలో సంస్థ సెంట్రల్ కోఆర్డినేటర్ మిల్లెట్ కుకింగ్ నిపుణురాలు కుసుమ కవిత ద్వారా వంటలు తయారు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు నర్సింహారెడ్డి, ఖాజా మొహినొద్దీన్, సమ్మారెడ్డి, వీరస్వామి, ప్రకాష్‌రావు, సుకుమార్ రెడ్డి, సింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరుల త్యాగఫలమే భారతదేశం



మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

ఖిలా వరంగల్: ఎందరో వీరుల త్యాగఫలమే భారతదేశమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ అన్నారు. అమృత్ మహోత్సవంలో భాగంగా వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో మేరీ మట్టి.. మేరా దేశ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ హాజరై సీతారామచంద్రం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటి మట్టిని సేకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సామల నిరంజన్, శ్రీలత, ఉషారాణి, ప్రసాద్, అనిల్, శ్రీనివాస్, రవి, విజయ్, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, కుమార్, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమానికి ప్రాధాన్యం

హసన్‌పర్తి: గౌడ సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్ అన్నారు. 65వ డివిజన్ దేవన్నపేటలో రూ.4.99 లక్షల వ్యయంతో చేపట్టిన గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సుమన్, సభ్యులు శంకర్, పొన్నం శంకరయ్య, పరమేశ్వర్, మోటపోతుల రాజు, ఓదెలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి దేవాలయంలో జబర్దస్త్ టీం పూజలు

హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయాన్ని జబర్దస్త్ టీం సభ్యులు సునామీ సుధాకర్, వెంకీ మంకీ టీం, హరిత, బుల్లెట్ భాస్కర్ టీం, జితేంద్ర ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆది శంకరులు, వల్లభ గణపతిని దర్శించి, అమ్మవారికి పూజలు చేశారు.

వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మార్నేని

హన్మకొండ: భూపాలపల్లిలోని వేంటేశ్వర స్వామి దేవాలయాన్ని వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వరంగల్ రూరల్ జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పూజలు చేశారు.

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

రామన్నపేట: ఎంజీఎం జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసులు ఆదివారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వరంగల్ ఆరెంజ్ ట్రావెల్స్ చెందిన ఓ డ్రైవర్ మద్యం తాగి బస్సు నడుపుతున్నట్లు గుర్తించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు. కాగా, ఆ బస్సు వరంగల్ నుంచి బెంగూళురు వెళ్తోంది. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బీజేపీ నాయకుల ఫ్లెక్సీ చించివేత



చించివేసిన ఫ్లెక్సీని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు, పోలీసులు

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ చింతల్, ఖమ్మం రోడ్డు వెంట శివనగర్ శ్మశాన వాటిక సమీపంలో బీజేపీ డివిజన్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బీఆర్‌ఎస్ నాయకులు చించివేశారని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఇనుముల అజయ్ ఆరోపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివారం 35వ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చిత్రంతో కూడిన పోచమ్మ బోనాల ఫ్లెక్సీని ఏర్పాటు చేయగా, దాన్ని బీఆర్‌ఎస్ నాయకులు చించివేశారని విమర్శించారు. ఈమేరకు మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అజయ్ తెలిపారు.

నగరంలో ఘనంగా పోచమ్మ బోనాలు



కాజీపేట: బోనాలతో వెళ్తున్న భక్తులు



మడికొండ: ఆలయానికి వెళ్తున్న మహిళలు

కాజీపేట: కాజీపేట పట్టణంలో బోనాల పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇంటి నుంచి బోనాలను ఎత్తుకుని అమ్మవారి ఆలయాలకు చేరుకుని నైవేద్యాలను సమర్పించారు. బాపూజీనగర్, శాంతినగర్‌కాలనీ, సోమిడి, విద్యానగర్ కాలనీ, సిద్ధార్థనగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్ కాలనీల్లో బోనాలు చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు పెట్టి పూజలు చేశారు.

మడికొండలో..

మడికొండ: గ్రేటర్ పరిధిలోని మడికొండలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. డప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో ఆలయాలకు బయలుదేరి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, స్థానికులు గాండ్ల భిక్షపతి, వినోద్, అనిల్, ఉపేందర్, రమేష్, మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై బోనమెత్తారు. ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, కార్పొరేటర్ సునీల్‌కుమార్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మణీంధర్‌నాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

60వ డివిజన్‌లో..

హన్మకొండ కల్చరల్: హనుమకొండ వడ్డెపల్లి 60వ డివిజన్‌లో పోచమ్మతల్లి బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెపల్లి పోచమ్మగుడిలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్‌భాస్కర్.. కుటుంబ సమేతంగా దర్శించుకుని బోనం సమర్పించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



హసన్‌పర్తి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: నగరంలోని ఒకటవ డివిజన్ ఎర్రగట్టు క్రాస్‌లోని శ్రీనివాస కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శ్రీనివాస కాలనీలో ఎమ్మెల్యే ఆదివారం పర్యటించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్‌కుమార్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, పావుశెట్టి శ్రీధర్, దేవస్థాన మాజీ ధర్మకర్త గణపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని 56వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఏర్పాటు చేసిన తోరణాన్ని ఎమ్మెల్యే రమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు మణీంధర్‌నాథ్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు పాషా తదితరులు పాల్గొన్నారు. 65వ డివిజన్ మునిపల్లికి చెందిన బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.

మణికంఠ కాలనీలో..

వరంగల్: నగరంలోని 14వ డివిజన్ మణికంఠ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హామీ ఇచ్చారు. మణికంఠ కాలనీలో మణికంఠ కాలనీ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవానికి ఎమ్మెల్యే రమేష్ ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుల్లపల్లి రాజ్‌కుమార్, అధ్యక్షుడిగా పోతు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా చల్ల సాంబలింగం, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఓదెల తిరుపతి, జాయింట్ సెక్రటరీగా కంచ శ్రీనివాస్, కోశాధికారిగా కంచ మహేందర్ ఎన్నికయ్యారు.

నేడు బల్దియా ఎదుట కార్మికుల ధర్నా



గోకుల్‌నగర్‌లో నినాదాలు చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు

హన్మకొండ: మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య, టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, మున్సిపల్ జేఏసీ నాయకుడు ధర్మరాజు తెలిపారు. హనుమకొండలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాధర్నాకు మున్సిపల్ కార్మికులంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. 12 రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కార్పొరేషన్ పాలక వర్గం సభ్యులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో డిమాండ్ల సాధనకు మహాధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. బల్దియా ఎదుట సోమవారం జరగనున్న ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)